గాజువాకలో 25వేల కుటుంబాలకు ఇళ్లిచ్చాం

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్
- గాజువాకలో వైఎస్సార్‌సీపీ జెండాను మళ్లీ ఎగరేద్దాం
- కార్యకర్తల సమావేశంలో గుడివాడ అమర్‌నాథ్



70వ వార్డు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న వైఎస్సార్‌సీపీ గాజువాక అభ్యర్థి అమర్‌నాథ్

గాజువాక : గాజువాకలో 25 వేల కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇళ్లు ఇచ్చిందని ఆ పార్టీ గాజువాక అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. తద్వారా లక్షలాది మంది ప్రయోజనం పొందారన్నారు. 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో చంద్రబాబు ఎన్నో హామీలిచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం హామీ ఇస్తే అమలు చేసి చూపిస్తారన్నారు. ఉన్నత వర్గాలకన్నా పేదవర్గాలు ప్రభుత్వ ఆసరా కోసం నిరంతరం ఎదురు చూస్తుంటాయని, వారిని ఆదుకొనేందుకు జగన్‌మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను మళ్లీ ఎగురవేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామన్నారు. గాజువాకలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కొన్ని రాజకీయ సమీకరణాల నేపథ్యంలో తాను గాజువాక నియోజకవర్గానికి రావాల్సి వచ్చిందన్నారు. గాజువాక సమన్వయకర్త బాధ్యతలనుంచి చందును తప్పించి ఆ బాధ్యతను తనకు అప్పగించారని, ఆ సమయంలో చందు కుటుంబం ఎంత బాధ పడిందో తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ విషయంలో చందును, ఆయన తండ్రి అప్పారావును పిలిచి మాట్లాడారని, వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి తామంతా పని చేస్తున్నామని, పార్టీ విజయం కోసం తామంతా ముందుకు సాగుతున్నామని అన్నారు. తనకు సీటు దక్కని సమయంలో చాలామంది తనను చిన్నచూపు చూశారని, అనేక విమర్శలు చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై కొంతమంది తీవ్ర విమర్శలు చేసినప్పుడు వాటిని ప్రతిఘటించడం కోసమే తాను మాట్లాడానని అన్నారు. ఎవరు ఎన్ని మాట్లాడినా తాను జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలను పాటిస్తూ ముందుకు సాగానని అన్నారు. ఉగాది రోజున వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదలవుతుందని చెప్పారు. అందులో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా జరుగుతాయన్నారు. మేనిఫెస్టో అంటే గౌరవంలేని వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 80 శాతం మంది బడుగు, బలహీనవర్గాలు ఓటును వినియోగించుకోవడానికి వెళ్లే సమయంలో తమకు ఎవరు ఎక్కువ మేలు చేశారనే విషయాన్ని గుర్తుకు తెచ్చుకుంటే జగన్ మోహన్‌రెడ్డి గుర్తుకు వస్తారన్నారు. తద్వారా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తారని అన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేసే ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిగా భావిస్తానన్నారు. 45 రోజులపాటు కష్టపడి తనను గెలిపిస్తే ఐదేళ్లపాటు వారికి అండగా ఉంటానన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యేగా తాను విజయం సాధించిన తరువాత ఆ ప్రాంతానికి, అక్కడున్న కార్యకర్తలకు ఏ మేరకు మేలు చేశానన్న విషయాన్ని వివరించారు. కార్పొరేటర్ చందు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తమ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు ఉరుకూటి అప్పారావు, మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్లు రాజాన రామారావు, మహ్మద్ ఇమ్రాన్, కేబుల్ మూర్తి, నాయకులు మద్ది శంకరరెడ్డి, కోమటి శ్రీనివాస్, గుడివాడ లతీష్, సిరట్ల శ్రీనివాస్, పూర్ణానంద శర్మ, మొల్లి చిన్న, మహాలక్ష్మి నాయుడు, కొయ్య భారతి, రెడ్డి జగన్నాథం, విరోతి గణేష్, పాలఘాట్ కృష్ణ, ప్రమీల నర్సింహారావు, సంద్రాన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

కాపులకు అగ్రతాంబూలం



కురిటి సత్యం నాయుడు నివాసంలో కాపు సంఘం నాయకులతో భేటీ అయిన బొత్స ఝాన్సీ

అక్కిరెడ్డిపాలెం: కాపు సామాజిక వర్గానికి వైఎస్సార్‌సీపీ పెద్దపీట వేసిందని, టికెట్ల కేటాయింపులో అగ్రతాంబూలం అందించారని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. ఆదివారం 69వ వార్డు నాతయ్యపాలెంలో కాపు సంఘం నాయకుల ఆత్మీయ సమావేశంలో భాగంగా ఉత్తరాంధ్ర కళాకారుల సంఘం అడ్వైజర్ కురిటి సత్యం నాయుడు నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కాపు సంఘం నాయకులతో ఆమె మాట్లాడుతూ కాపులపై జగన్‌మోహన్ రెడ్డికి ఎనలేని ప్రేమ ఉందన్నారు. విశాఖలో కాపులకు 2 అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానం కేటాయించడం కాపులపై ఉన్న ప్రత్యేక స్థానాన్ని తెలియ జేస్తుందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీ కూటమి ఎన్నికల్లో కాపులకు కేవలం 2 అసెంబ్లీ స్థానాలకు కల్పించి అణగదొక్కారని దుయ్యబట్టారు.కాపు ప్రాబల్యం ఉన్న 68,69 వార్డుల్లో ప్రజలు పూర్తిగా వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ వంకాలయ మారుతీ ప్రసాద్, కాపు నాయకులు కురిటి మాధవ నాగేశ్వరరావు, మైచర్ల లక్ష్మి, పట్నాల రామచంద్ర నాయుడు, 69వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు, బొత్స రమేష్, ఉంగరాల శ్రీను, నడిమెంటి వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. నాతయ్యపాలెంలో అనంతరం 69వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సన్యాసిరావు ఇంటికి బొత్స ఝాన్సీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు.

సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ పెద్దపీట



72వ వార్డులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్

గాజువాక : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైఎస్సార్‌సీపీ గాజువాక అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. 72వ వార్డులో ఆదివారం నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నిరంతరం శ్రమించారన్నారు. గాజువాకలో కూడా ఎమ్మెల్యే నాగిరెడ్డి సారథ్యంలో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని, దీనికోసం గాజువాకలో తనను గెలిపించాలని కోరారు. వార్డు ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, మళ్ల బాపు నాయుడు, రాజాన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎన్నికల విధులపై అవగాహన



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

ఉక్కునగరం: ఎన్నికల విధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్టీల్‌ప్లాంట్ సీఐ వి. శ్రీనివాసరావు తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు ఆదివారం ఆయన పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి ఆరోపణలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలోని కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎన్నికల విధులను వివరించారు.పోలీసు బృందం విధులు, పోలింగ్ స్టేషన్‌లో బాధ్యతలను తెలియజేశారు. ఎస్‌ఐ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమర్‌నాథ్‌ను కలిసిన కార్పొరేటర్ వంశీరెడ్డి



అమర్‌నాథ్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి

పెదగంట్యాడ: రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌ను 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆదివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనకు శాలువతో సత్కరించారు. అమర్‌నాథ్‌ను కలిసిన వారిలో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశాఖ విమానాశ్రయం సలహా మండలి సభ్యుడు జీలకర్ర నాగేంద్ర ఉన్నారు.

ఉత్సాహంగా 'చదువంటే మాకిష్టం'



కథలు పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

పెదగంట్యాడ : స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదువంటే మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మేరకు గ్రంథాలయ శాఖాధికారి రమణ విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించారు.

మెగా రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదానం చేస్తున్న యువకులు

గాజువాక : వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి స్పందన లభించింది. స్థానిక వాసవీ ఆర్యవైశ్య గుండా గురుమూర్తి కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ శిబిరంలో 79 మంది యువకులు, వాసవీ క్లబ్ సభ్యులు రక్తదానం చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన ప్రోగ్రామ్ చైర్మన్ చెక్క బంగార్రాజు మాట్లాడుతూ ప్రాణమంతా రక్తంలోనే ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొల్లూరు రమేష్, కుమార్ గుప్తా, కేశారపు నాగేశ్వరరావు, కేశారపు సతీష్, కట్టా సతీష్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

పెదగంట్యాడ : ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా రౌడీషీటర్ల ఎలాంటి గొడవలకు దిగినా కఠిన చర్యలు తీసుకుంటామని న్యూపోర్టు పోలీసు స్టేషన్ సీఐ దాలిబాబు హెచ్చరించారు. మండలంలోని రౌడీషీటర్లకు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే వరకూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి రౌడీషీటర్ పై నిఘా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్



సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్

పెదగంట్యాడ : పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటానని రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. జీవీఎంసీ 65వ వార్డు పరిధి దయాల్‌నగర్‌లో కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తలు, ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరుకూటి చందు, గుడివాడ లతీష్, మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీను, రెడ్డి జగన్నాథం, ఇరోతి గణేష్, మంజుల, జుత్తు లక్ష్మీ, రాజాన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి జనసేన కార్యకర్తలు



మంత్రి అమర్‌నాథ్ సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువా కప్పుకున్న జనసేన కార్యకర్తలు

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్ సీపీలో జనసేన కార్యకర్తలు చేరారు. ఆదివారం 68వ వార్డు మిందిలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి, గాజువాక నియోజకవర్గ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ సమక్షంలో ఆయన నివాసంలో గాజువాకకు చెందిన పలువురు జనసేన కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువనాయకుడు గుడివాడ అమర్‌నాథ్ నాయకత్వంలో పనిచేయడానికి ఇష్టపడి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో గుడివాడ అమర్‌నాథ్ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

ముస్లింల పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే నాగిరెడ్డి



ఇఫ్తార్ విందులో భాగంగా నమాజ్ చేస్తున్న మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: ముస్లింల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి, గాజువాక నియోజకవర్గ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్, గాజువాక ఎమ్మెల్యే, డిప్యూటీ రీజినల్ కో ఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి పేర్కొన్నారు. 68వ వార్డు రాంనగర్‌లోని బీహెచ్‌పీవీ మసీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మసీద్ ప్రతినిధులు మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే నాగిరెడ్డి దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు. 69వ వార్డు నాతయ్యపాలెంలోని ముస్లిం ఖబరిస్తాన్ సమస్యను తీర్చాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు బాసటగా ఉన్నారన్నారు. ప్రభుత్వంలో ఒక ముస్లింను ఉపముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టడం జగన్‌కే చెందిందన్నారు. గత ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ముస్లింలకు 4 అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తే..ఇప్పుడు 6 అసెంబ్లీ స్థానాలు కేటాయించారన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఇప్పటి వరకు నామమాత్రంగా ముస్లింలు టీడీపీలో ఉండే వారని, ఎప్పుడైతే టీడీపీ..బీజేపీతో జతకట్టిందో అంతా వైఎస్సార్‌సీపీకి మద్దతు పలుకుతున్నారన్నారు. అనంతరం ముస్లింలు మతపెద్దలు మంత్రి అమర్‌నాథ్‌కు, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి ఇఫ్తార్ విందును ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గుడివాడ లతీష్, కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, ముస్లిం నాయకుడు మహ్మద్ గౌస్, నాయకుడు మొల్లి చిన్న, బోగాది సన్యాసిరావు, మసీద్ అధ్యక్షుడు ఎస్.ఏ.వి.హజారీ, కార్యదర్శి సయ్యద్ షాబుద్దీన్, కోశాధికారి ఎస్.ఏ.బాషా, యూత్ కమిటీ అధ్యక్షుడు ఎం.డి.ఇస్మాద్, కార్యదర్శి ఎస్.కె.బషీర్, ఆర్గనైజర్ ఎస్.కె.అమర్‌వల్లీ పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం



అక్కిరెడ్డిపాలెంలోని పాస్టర్ సహవాసం చర్చి వద్ద మట్టల పండగను నిర్వహిస్తున్న క్రైస్తవులు

అక్కిరెడ్డిపాలెం: క్రైస్తవుల పవిత్ర పండగ మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలోని పాస్టర్ సహోదరులు చర్చిలో, రాంనగర్‌లోని భెల్ యునైటెడ్ ఇమ్మాన్యుయేల్ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం క్రీస్తు సహోదరులు మట్టలు చేతపట్టి క్రీస్తు నామములు ఆలపిస్తూ ర్యాలీలు నిర్వహించారు. భెల్ చర్చిలో సుమారు 300 మంది క్రీస్తు సహోదరులు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. పాస్టర్ సహోదరులు చర్చిలో పాస్టర్ జి.జోసెఫ్ రాజు, నేలపాటి సత్యవతి, రాజశేఖర్, కె.శ్రీనివాసరావు, గోవిందరాజు, శాంతి రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. రాంనగర్ భెల్ ఇమ్మాన్యుయేల్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాస్టర్ జాకబ్ ఎ.ఎస్. కుమార్, చర్చి అధ్యక్షుడు లెబన్ రాజు, కార్యదర్శి ఎస్.డి.జేమ్స్ రాయ్, కోశాధికారి కె.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల ర్యాలీ

గాజువాక : క్రైస్తవులు పవిత్రంగా జరుపుకొనే మట్టల పండగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హోలీ క్రాస్ కేథలిక్ చర్చి ప్రతినిధులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఏసు నామాన్ని జపిస్తూ భక్తి శ్రద్ధలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఫాదర్ ఆర్‌జీ ప్రకాష్ తదితరులు క్రీస్తు సందేశాన్ని అందించారు.

నేడు అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

ఉక్కునగరం: స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు అష్టద్రవ్య గణపతి హోమం, 7 గంటలకు నవఫలాభిషేకం, 8 గంటలకు పుష్పార్చన, అనంతరం హారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం సమారాధన నిర్వహించనున్నట్టు ఆలయ ప్రధాన అర్చకు లు నాగేశ్వర శర్మ తెలిపారు. కూర్మన్నపాలెం రామమందిరం సమీప అయ్యప్ప స్వామి మందిరంలో సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నారు. అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాల్లో భాగంగా మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించనున్నట్టు నిర్వాహకుడు నారాయణ తెలిపారు.

నూకాలమ్మ విగ్రహావిష్కరణ



నూకాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎస్‌ఐ శ్రీనివాసరావు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలో నూకాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిపించారు. పైడిమాంబ అమ్మవారి ఆలయ ఆవరణలో పెదమడకకు చెందిన సంజీవి రామారావు అనురాధ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం వేదపండితుల మంత్రోచ్చారణల సాక్షిగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గాజువాక ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, దాతలు, పైడిమాంబ ఆలయ కమిటీ ప్రతినిధులు విందుల నారాయణరావు, నెల్లి శ్రీనివాసరావు, మోటూరి వెంకటరమణ, కొలిపాక అప్పారావు, ఎల్.వి.రమణ, మేడిశెట్టి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు విశేషంగా ఆర్జిత సేవలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్టంపజేసి 108 స్వర్ణసంపెంగలతో అష్టోత్తర శతనామావళి పూజ చేశారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు.

అర్హులందరికీ మేలు జరిగింది



మాట్లాడుతున్న గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్

గాజువాక : ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని గాజువాక వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. జీవీఎంసీ 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఆదివారం గాజువాకలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు, ప్రతి ఇంటికీ ఈ ప్రభుత్వంలో మేలు జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధితో రాష్ట్రంలో మరోసారి అధికారం చేపట్టనున్నామన్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాకను ముఖ్యమంత్రి సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్‌ఎండి.గౌస్, నాయకులు సంపంగి ఈశ్వరరావు, రెడ్డి జగన్నాథం, షౌకత్ అలీ, కాకి నిర్మలారెడ్డి, వేణుగోపాల్, మొల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు సీఎండీపై ఫిర్యాదు

అగనంపూడి: విధి నిర్వాహణలో ఉక్కు అధికారి నాత్ర తాతారావు మృతి చెందాడని, ఈ విషయంలో ఉక్కు యాజమాన్య వైఖరిపై అనుమానం వ్యక్తం చేస్తూ తాతారావు భార్య ఇటీవల డీజీపీకి ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదును తదుపరి విచారణ కోసం నగర కమిషనర్‌కు బదిలీ చేసినట్టు సమాచార హక్కు చట్టం కార్యకర్త పట్టా రామ అప్పారావు పేర్కొన్నారు. తాతారావు విధులకు హాజరై కనిపించకుండా పోయాడని, మూడు రోజుల తరువాత ప్లాంట్‌లోనే శవమై తేలాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. విధి నిర్వాహణలో మృతి చెందినట్టు నాడు యాజమాన్యం ఫిర్యాదు చేసిందని తెలిపారు. అయితే తరువాత యాజమాన్యం ద్వంద్వ వైఖరి అవలంభించడంతో తాతారావు కుటుంబానికి అన్యాయం జరుగుతుందని, ఈవిషయంలో సమగ్రమైన విచారణ చేపట్టి తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్టు రామ అప్పారావు తెలిపారు.

కేంద్రానికి గుణపాఠం చెబుదాం



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకుడు

కూర్మన్నపాలెం : ఉద్యమాలతో కేంద్రప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న నిరాహారదీక్షలు ఆదివారం నాటికి 1,137వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్ష శిబిరంలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటు వారికి అప్పగించాలన్న నిర్ణయానికి ఎదురు తిరిగిన కార్మిక వర్గానికి దెబ్బ కొట్టాలని చూస్తున్నారన్నారు. ఇందుకు అనుగుణంగా దొడ్డిదారిన స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీరం చేయడానికి ఉక్కు యాజమాన్యంతో కలిసి విద్రోహ చర్యలు చేపట్టారని, సంస్థలో ప్రధాన విభాగాలను పాక్షికంగా నిలిపివేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఉక్కు నిర్వాసితులు ఇప్పటికీ శాశ్వత ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్కు ఉద్యమ సెగ దేశవ్యాప్తంగా వెళ్లిందన్నారు. దీనికి మద్దతుగా కార్మికులంతా పెద్ద ఎత్తున ఉక్కు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముడుపులు ఇవ్వక పోవడం వల్లే ఆరోపణలు



రికార్డులను చూపిస్తున్న సత్యనారాయణ

ఉక్కునగరం: కళాక్షేత్రం కార్యదర్శి గా నిజాయతీగా కార్యక్రమాలు చేస్తూ కచ్చితమైన ఆదాయ వివరా లు నిర్వహిస్తున్న తనను ప్రతీ నెలా ముడుపులు ఇవ్వాలని గుర్తింపు యూనియన్ అధ్యక్షులు, కొంత మంది ఇతర సభ్యులు ఒత్తిడి చేస్తున్నారని అంధ్రకేసరి కళాక్షేత్రం (సీడబ్ల్యూసి-2) మాజీ కార్యదర్శి సీహెచ్‌వీ సత్యనారాయణ తెలిపా రు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో తనపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇచ్చారు. కళాక్షేత్రానికి సంబంధించి కొన్ని రికార్డులను చూపించారు. ముడుపులు ఇవ్వకపోతే కమిటీ, యూనియన్ సభ్యత్వం నుంచి తొలగిస్తామని పలుమార్లు బెదిరించారన్నారు. వాటిని అంగీకరించకపోవడంతో తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేశారన్నారు. మార్చి 25న కార్యదర్శిగా వైదొలగేందుకు అంగీకరించానన్నారు. అంత వరకు వారు ఆగకుండా వారే తాళం విరగ్గొట్టించి, అది నాపై నెడుతూ తప్పుడు కేసు నమోదు చేయించారన్నారు. తనపై తప్పుడు కేసులు పెట్టిన వారి పైనా, సహకరించిన వారిపై న్యాయ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.

స్వచ్ఛ భారత్‌తో వాకింగ్ ట్రాక్ క్లీన్



సేకరించిన వ్యర్థాలతో వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

అగనంపూడి: అగనంపూడి నిర్వాసితులు, ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌లో మెరుగైన వసతులు కల్పించాలని అగనంపూడి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు మడుగల నరసింగరావు కోరారు. అగనంపూడి వాకింగ్ ట్రాక్‌లో ఆదివారం వాకర్స్ సారథ్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాకింగ్ ట్రాక్‌లో చెత్తా, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను ట్రాక్‌లో లేకుండా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్‌లో తెల్లవారు జామున, సాయంత్రం వేళల్లో వందల మంది వాకింగ్ చేస్తున్నారని, వీరి సౌకర్యం కోసం హైమాస్ట్ దీపాలు అమర్చాలని, బెంచీలు, షెల్టర్లు నిర్మించాలని, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బి.రామావు, కరణం పైడిరాజు, బలిరెడ్డి సత్యనారాయణ, మురళీధర్ పట్నాయక్, బోయిన కృష్ణారావు, చిన్న పూర్ణ, చట్టి నరసింగరావు, బతుల కాళిదాస్, గంధం బాబూరావు, కొండయ్య, పల్లవి, చంద్రిక, లాస్య, లలిత తదితరులు పాల్గొన్నారు.